మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త:** దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహద పడుతాయని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండలం అనంతసాగర్ గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ నాయకలు ఆధ్వర్యంలో జనార్ధన్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనుసరించి కుటుంబంలో, సమాజంలో సుఖ సంతోషాలు విరజిల్లుతాయని, అధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు దైవ్య చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం అనంతసాగర్ గేట్ దగ్గర కుర్వ యాలల మల్లమ్మ-నాగయ్య గారు నిర్మించిన నూతన బస్‌స్టాప్‌ను ప్రారంభించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం బస్‌స్టాప్‌ను నిర్మించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.



బొడ్రాయి ఉత్సవాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత...**

తెల్కపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్యకు మంజూరైన రూ.1లక్ష సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా రెండో విడత గొర్రెలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆల

**మూసాపేట, జూన్ 12 ప్రభాతవార్త :** మూసాపేట మండల పరిధిలోని చక్రాపూర్ గ్రామానికి చెందిన లబ్దిదారులు కుర్వ వీరస్వామి, పల్లె చంద్రయ్య, పల్లి నరసింహ, కురువ రాములు, కుర్వ నాగరాజు, కుర్వ మల్లేష్‌లకు సోమవారం గొర్రెలను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా రెండో విడత గొల్ల కురుమలకు గొర్రెలను అందిస్తున్నామని కుల వృత్తులను ఆదుకునే విధంగా తెలంగాణ ప్రభుత్వం అడిగేస్తుందని అందులో భాగంగానే గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరుగుతున్నాయని తెలిపారు. పంపిణీ చేసిన గొర్రెలను లబ్దిదారులు మధ్యవర్తులకు అమ్మకుండా ఇచ్చి 20 గొర్రెలను 40 గొర్రెలు చేసి గొల్ల కురుమలు అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ ఎమ్మెల్యే వెంట సర్పంచ్ శైలజ ప్రకాష్‌రెడ్డి, జెడి మధుసూదన్, ఎడి రషీద్‌ఖాన్, మూసపేట మండల వెటర్నరీ డా. మధుసూదన్, అడ్డాకుల మండల వెటర్నరీ డా. రాజేష్‌ఖన్నా, భూత్పూర్ మండల వెటర్నరీ డా.మధుసూదన్,ఎంపిటిసి పల్లవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మి నరసింహయాదవ్, గొర్రెల కాపరుల అధ్యక్షుడు భీమన్న, శ్రీశైలం, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్నసాయన్న, యూత్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కుర్వ సాయన్న, రఘురాములు, యాదన్న, బలప్ప, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



గొర్రెలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించండి..

**- జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, జూన్12, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడివోసి ప్రజావాణి సమావేశ మందిరంలో ఆయన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, దరఖాస్తుదారుల నుండి వచ్చిన 60 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో శ్రావణ్ కుమార్, సీపీఓ వెంకటరమణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ అభివృద్ధికి నిదర్శనం:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ అభి వృద్ధికి నిదర్శనమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం రాజీవ్ చౌరస్తా నుండి కృష్ణవేణి చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో 21 రోజులపాటు వివిధ రకాల పండగలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 22 వరకు జరిగే ఉత్సవాలు తెలంగాణ అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు ఈడి రమేష్‌బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్



## కాంగ్రెసోళ్లకు.. బుద్ధి చెప్పాలి..!

- దళారులు మోపై ధరణి తీసేస్తామంటున్నరు..
- ధరణి ఉన్నందుకే దర్జాగా ఖాతాల్లో డబ్బులు జమ..
- లేకుంటే మళ్లీ బీట్లు, సేట్ల చుట్టూ తిరగాలి..
- గద్వాల జిల్లాకు వరాలు..
- జీపీకి రూ.10లక్షలు, మండల కేంద్రాలకు రూ.15లక్షలు
- నాలుగు మున్సిపాలిటీలకు రూ.125కోట్లు మంజూరు
- జోగులాంబ గద్వాల జిల్లా సభలో సీఎం కేసీఆర్
- అట్టహాసంగా నూతన కలెక్టరేట్,ఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభోత్సవం
- పాల్గొన్న మంత్రులు మహెమూద్ అలీ,నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు



గద్వాల జిల్లా బహిరంగ సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

**గద్వాల ప్రతినిధి,జూన్ 9, ప్రభాతవార్త :** రైతుల ఇబ్బందులను తొలగించడానికి మూడేండ్లు కష్టపడి ధరణి పోర్టల్‌ను తీసుకొస్తే కాంగ్రెసోళ్లు తీసేస్తామంటున్నారని, బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని, ధరణిని తీసేయడానికి దళారులు మోపయ్యారని రైతులే వారికి బుద్ధి చెప్పాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. ధరణి పోర్టల్ ఉంది కాబట్టే రైతులకు రైతుబంధు, రైతుభీమా, పంట కొనుగోలుకు సంబంధించిన డబ్బులు దళారుల ప్రమేయం లేకుండా రైతుల ఖాతాల్లోనే నేరుగా జమ అవుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా కారణం చేత రైతు చనిపోతే 10రోజుల్లోనే ఎలాంటి పైరవీ లేకుండా రూ.5లక్షలు రైతుల ఖాతాలో జమ అవుతున్నాయని, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బుల కోసం బీట్లు, సేట్ల చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు. ధరణి ఉంది కాబట్టే దళారులు, పైరవీకారులు, పట్వారీలు లేరన్నారు. నేడు పోర్టల్ కారణంగా 10నిమిషాల్లో రిజిస్ట్రేషన్, 5 నిమిషాల్లో రైతుల చేతికి పట్టా అందుతుందన్నారు. ధరణి ఉంచాలా వద్దో ప్రజలే చెప్పాలన్నారు. ఇటీవల ఆదిలాబాద్, కరీంనగర్, నిర్మల్‌లో నిర్వహించిన సభలో ఎవరినీ అడిగినా ధరణి ఉంచాలనే అంటున్నారని, మరీ కాంగ్రెస్ నాయకులు మాత్రం బంగాళాఖాతంలో వేయమంటున్నారని, ధరణిని బంగాళాఖాతంలో వేయడం అంటే రైతులను వేసినట్లే అని ప్రజలే అప్రమత్తంగా ఉండాలని, బీఆర్ఎస్ కాపాడుకోవాలన్నారు. గతంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు పాలమూరు ఎట్ల మారిందో చూద్దామనే బస్సు మార్గంలో వచ్చామన్నారు. గతంలో ఎండిపోయిన ప్రాంతం నేడు బ్రహ్మాండంగా మారిందని, ఎక్కడ చూసినా ధాన్యపు రాసులు, హార్వెస్టర్లు పంటలతో దారిపొడవునా కళకళలాడుతుంటే చాలా సంతోషం అయిందన్నారు. కరెంట్ ఇట్లే రావాలంటే, రైతుబంధు, దళితబంధు లాంటి పథకాలు అన్ని ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను కాపాడుకోవాలని సీఎం కోరారు.

జోగుళాంబ తల్లీ ఆశీర్వాదంతో గద్వాల వరకు పాదయాత్ర చేపట్టామని పాదయాత్రలో అలంపూర్, గద్వాల, నడిగడ్డ లాంటి ప్రాంతాల్లో అప్పటి బాధలు చూసి కంట్లో నీళ్లు తిరిగాయన్నారు. జోగుళాంబ తల్లి ఆశీస్సులతో ఇక్కడి నుంచి ప్రారంభించిన ఉద్యమం పుణ్యమా అని తెలంగాణను సాధించుకున్నామని, రాష్ట్ర ఏర్పడినందుకే నేడు గద్వాల ప్రత్యేక జిల్లాగా ఏర్పడిందన్నారు. రాజభవనాలు తలపించేలా నూతన కలెక్టరేట్, ఎస్పీ పోలీస్ భవనాలు స్థాపించుకున్నామన్నారు. జోగుళాంబ అమ్మవారి దీవెనలు ఉండాలని జిల్లాకు ఆ పేరు పెట్టామన్నారు. తెలంగాణలో అనేక మంచి కార్యక్రమాలు పథకాలు చేపట్టామని ప్రజలందరికీ తెలుసన్నారు. ఇక్కడి ఇద్దరు మంత్రులు ఉద్యమం నుంచే ఉన్నవారేఅని ఉద్యోగం లెక్క చేయకుండా మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. సీనియర్ నాయకుడు లక్ష్మారెడ్డి కూడా ఉద్యమంలో ఉన్నారని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చాక పాతపాలమూరు 5 జిల్లాలుగా ఏర్పడిందని, 5మెడికల్ కాలేజీలు వచ్చాయన్నారు.

కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేసుకొని 15నుంచి 20 లక్షల - మిగతా4లో..



భహిరంగ సభలో పాల్గొన్న ప్రజలు

## గట్టు ఎత్తిపోతల పూర్తయితే గద్వాల వజ్రతునక అవుతుంది..

- ఆర్డీఎస్‌కు తుమ్మిళ్ల ద్వారా మళ్లీ పునరుజ్జీవం కల్పించాం
- రాబోయే రోజుల్లో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుంది
- తెచ్చుకున్న తెలంగాణ అనేక రంగాలలో దేశంలోనే నంబర్ వన్‌స్థానంలో ఉంది
- ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతోనే ఇది సాకారమైంది.



కలెక్టరేట్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



మాట్లాడుతున్న సీఎం కెసిఆర్

**గద్వాల ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాసమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన ప్రారంభోత్సవం సందర్భంగా కార్యాలయ భవన ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేశారు. తెలంగాణ రాష్ట్రం అనేక రంగాలలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 52 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సమీకృ జిల్లా అధికారుల కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 70 ఏళ్లుగా దేశంలో స్థిరపడిన పెద్ద పెద్ద రాష్ట్రాలను సైతం అధిగమించి తెలంగాణ ముందుందని ముఖ్యంగా తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో తాగునీరు, ఓడిఎఫ్ లాంటి అనేక రంగాలలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణ అనేక రంగాలలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ప్రత్యేకించి జోగులాంబ గద్వాల జిల్లాలో గట్టు ఎత్తిపోతల పథకం పూర్తయితే గద్వాల వజ్రపు తునక అవుతుందని, అలాగే చేజారిపోయిన ఆర్డీఎస్ తుమ్మిళ్ల పథకం ద్వారా తిరిగి సాధించుకున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో జోగులాంబ గద్వాల జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంతో పాటు, ఆర్థికంగా వారిని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మానవీయ కోణంలో అనేక కొత్త కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, మానవీక కోణంలో తీసుకుంటున్న ఈ చర్యల వల్ల ఎంతో మేలు కలుగుతుందని ఆయన తెలిపారు. పేద ప్రజలు, వృద్ధులు ఇబ్బంది పడకుండా వారందరికి కంటి చూపును ప్రసాదించాలన్న ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల చెంతకే, వారి ముంగిటికివెళ్లి కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేశామని అన్నారు. ప్రజలు బాగుండాలని, వారి ఆయురారోగ్యాలు పెరగాలని, ఆర్థికంగా వారు అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతోనే వీటన్నింటిని చేపట్టామని తెలిపారు. ప్రజా - మిగతా4లో..

## నడకతో సంపూర్ణ ఆరోగ్యం..

- ప్రతి రోజూ వ్యాయామం చేయాలి
- ఆరోగ్య తెలంగాణ దిశగా సర్కార్ అడుగులు
- తెలంగాణ రన్ ప్రారంభంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి..



రన్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 12, ప్రభాతవార్త :** నడకతో మానసిక ప్రశాంతతోపాటు శారీరకంగా ధృడంగా ఉంటామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చేపట్టిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని శాంతికి చిహ్నంగా పావురాలు ఎగురవేసి, బెలూన్స్ వదిలి ఎమ్మెల్యే సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, అందుకే తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ప్రారంభించిందన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రలు బాగుండాలని పోలీస్ వ్యవస్థకు బలపర్చినట్లు తెలిపారు. ప్రపంచంలోనే ఫ్రెండ్లీ పోలీసింగ్ ఎక్కడా లేదని, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ ఎలంటి అవాంఛనీయ సంఘటనలు, క్రైం జరిగినా నిమిషాల్లో - మిగతా4లో..

## పూలతో స్వాగతం పలికి..పాలతో అభిషేకించి..

**- మంత్రి శ్రీనన్నపై అభిమానం చాటుకున్న బీకేరెడ్డి కౌన్సిలర్, కాలనీవాసులు - పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం..**



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు పూలు, పాలతో అభిషేకం నిర్వహిస్తున్న కాలనీవాసులు



టీకప్ జంక్షన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 12, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పర్యటించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు ఊహించని అనుభవం కలిగింది. మున్సిపాలిటీ పరిధిలోని బీకే రెడ్డి కాలనీకి చెందిన కౌన్సిలర్ ఆనంద్‌కుమార్ గౌడ్, హర్షవర్ధన్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,బుక్కరవి సహా స్థానికులు మంత్రిపై పూలవర్షం కురిపిస్తూ క్షీరాభిషేకం నిర్వహిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథకంలో దూసుకుపోతుందని అభివృద్ధి ప్రధాన శ్రీనన్న అంటూ నినాదాలు చేశారు. అనంతరం మంత్రి ట్యాంక్ బండ్ నుంచి నేరుగా వార్డు పర్యటనకు బయలుదేరారు. బీకేరెడ్డి కాలనీ వీధులన్నీ తిరిగారు. ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. రోడ్డు, డ్రైనేజీ సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కు సమస్యల పరిష్కారంపై ఆదేశించారు. కాలనీలోనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి తనిఖీ చేశారు. చిన్నారుల కోసం సిద్ధం చేసిన ఆహారాన్ని రుచి చూశారు.సరదాగా చిన్నారులతో ముచ్చటించారు.

**ఆనంద బాష్పాలు వచ్చాయి..**

పార్టీ చేరికల అనంతరం స్థానికులు ఒక్కసారిగా వచ్చి పాలాభిషేకం చేశారని, ఎంత వారించినా వినలేదని మంత్రి తెలిపారు. వారి అభిమానం చూసి ఆనందబాష్పాలు వచ్చాయన్నారు. గతంలో అనేక సమస్యలు ఉండేవని క్రమంగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలకు మంచి చేస్తే గుండెల్లో పెట్టుకుంటారని అందుకు ఇదే నిదర్శనమన్నారు. ప్రజల అభిమానంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఇక్కడి యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

**టీ కప్ జంక్షన్ ప్రారంభం..**

జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ సర్కిల్ జంక్షన్ సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన టీకప్, వృక్షో రక్షతి రక్షితః,ఫిరంగిలను మంత్రి ప్రారంభించారు. అనంతరం జంక్షన్ల వద్ద సెల్ఫీలు దిగారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గతంలో తాగునీరు కూడా మహబూబ్‌నగర్‌లో ప్రస్తుతం నిత్యం నీళ్లు అందిస్తున్నామని, అభివృద్ధి అప్పటికీ ఇప్పటికీ ఎలాం ఉందో ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్‌కు వెళ్లే అవసరం లేకుండా పట్టణాన్ని అభి వృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

**50మంది చేరికలు..** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని 16వ వార్డు బోయపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, టీడీపీ వార్డు అధ్యక్షుడు యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద గొల్ల వెంకటయ్య, కేశవ్ సహా సుమారు 50మందికిపైగా వార్డు కౌన్సిలర్ మోతీలాల్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యం ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ 2కె రన్ : జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది స్ఫూర్తిని ప్రతిబింబించేలా జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రన్ ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 2కెరన్ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి సావర్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పరుగు కొనసాగింది. ముందుగా ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ కోయ శ్రీహర్ష జెండా ఊపి తెలంగాణ 2 కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిని చాటుతూ ప్రజల భాగస్వామ్యం తో నిర్వహించిన తెలంగాణ 2కె రన్ విజయవంతం చేశామని అన్నారు. సుప రిపాలన దినోత్సవాలను పురస్కరించు కుని జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువ జన, క్రీడలశాఖ భాగస్వామ్యంతో వయస్సుతో నిమిత్తం లేకుండా పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొని స్ఫూర్తిని చాటుకున్నారని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 14వ తేదీ బుధవారం తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవాన్ని జరుపుకోవాలని ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీ నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రాల్లో శీలగార్డెన్, వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించబడతాయన్నారు. జిల్లాలోని యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడినవా రవుతారన్నారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పోటీ పరుగు కాకుండా ఐక్యతను చాటుతూ యువత తెలంగాణ 2కె రన్ పూర్తిచేసి విజయవంతం చేశారన్నారు. యువత చెడు వ్యసనాలకు గురకాకుండా తమ ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచి రోజు ఓ గంట పాటు వ్యాయామం, వాకింగ్, రన్నింగ్ లు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జి. అనసూయ, సిఐలు రవిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య, ఎస్సై సురేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, ఉపాధ్యాయ పీఈటీలు, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



2కె రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్



2కె రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

## నిడుగుర్తిలో బడిబాట ర్యాలీ



**ఉట్కూర్,జూన్ 12 ప్రభాతవార్త :** పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యాశాఖ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకత తెలిసేలా ప్రాథమికోన్నత పాఠశాల నిడుగుర్తి విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్న సౌకర్యాలు, కల్పిస్తున్న వసతుల గురించి తెలిసేలా నినాదాలు ఇస్తూ వాడవాడలో ప్రచారం చేశారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ యశోదమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు, అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, త్వరలోనే విద్యార్థులకు 2 జతల బట్టలు, పుస్తకాలతో పాటు నోట్ బుక్స్, వర్క్‌బుక్స్, రాగిజావ కూడా త్వరలో అందించడం జరుగుతుందని విద్య అంటే కేవలం విద్యార్థులకు పాఠాలు బోధించడం కాదని విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి జరిగితేనే విద్యార్థి అభివృద్ధి సాధ్యం అవుతుందని అది కేవలం ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. పైపై ఆర్భాటాలు చూసి విద్యార్థుల బంగారు భవిష్యత్తును వృథా చేయవద్దని తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపధ్యాయులు పద్మ, సునిత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేత...



**వెల్దండ, జూన్ 12 ప్రభాతవార్త:**వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు ప్రారంభం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రభుత్వ బడులకు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించింది. మండలంలోని 45 పీఎస్, 5 యూపీఎస్, 7 జెడ్పీహెచ్ఎస్‌లు, కేజీబీవీ 1, పాఠ్య పుస్తకాలు ఇవ్వనున్నట్లు ఎంఈఓ శంకర్‌నాయక్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను సోమవారం ఎంఈఓ శంకర్‌నాయక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలకు త్వరితగతిన అందిస్తామని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సీ భవన్ నుంచి పాఠ్య పుస్తకాలను తీసుకొని విద్యార్థులకు అందించాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను ఉపాధ్యాయులు పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందనుందన్నారు.

## గోకారం చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కృషి...



**వెల్దండ, జూన్ 12 ప్రభాతవార్త:**ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని గోకారం చెరువు పునరద్ధరణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని నీటి పారుదల శాఖ డీఎల్ఐఎస్ ఈ.వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ అధికారులు ఈ.యాదవ్‌కుమార్, డీఈ జ్ఞానేశ్వర్, ఏఈలు వాజీద్‌లు చెరువును పరిశీలించారు. గోకారం, చంద్రాయన్‌పల్లి గ్రామస్తులు చెరువులు తాత్కాలిక నీటి నిలువ కోసం కట్టను ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నతాధికారులకు సమాచారమందించి కట్టను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, రాజుయాదవ్, రాంకోటి తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



**కల్వకుర్తి, జూన్ 12 ప్రభాతవార్త:**ప్రగతి భవన్‌లో కేఎల్ఐ డీ-82 భూ నష్ట పరిహారం అందించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందక ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్‌లో ఉన్న రూ.8కోట్ల నిధులను వెంటనే మంజూరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో నిలిచిపోయిన కేఎల్ఐ కాల్వ పనుల పూర్తికి సహకారం అందించాలని కోరారు. సీఎం కేసీ ఆర్ సానుకూలంగా స్పందించి ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణారావుకు నిధులు మంజూరు చేయాలని సూచించారని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్ రావుతో పాటు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ అభివృద్ధి రివర్స్ రన్...

**-అచ్చంపేట బీజేపీ నాయకులు డి.సతీష్‌మాదిగ**




**అచ్చంపేట,జూన్12,ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10 సంవత్సరంలో అడుగు పెట్టింది. ఈ సమయంలో 6 నెలల లోపే ఎన్నికలు రాబోతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుంచి 30 వరకు ప్రతి రోజు ఒక శాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకెళ్తుందని, తెలంగాణ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించారు. తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, అన్ని రంగాల్లో పురోగతి ఇస్తుందని, ప్రజలను మభ్య పెడుతూ బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన తెలంగాణ అభివృద్ధి రన్‌ను నిరసిస్తూ అచ్చంపేట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రివర్స్ రన్ నిర్వహించారు. బీజేపీ నేతలు అధికార పార్టీ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తూ వెనుకకు నడుస్తూ అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషి చేయాలి...

**-అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త:** ప్రతిభ కనబరిచన విద్యార్థులను, ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో తూడుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గాయత్రి 10వ తరగతిలో 9.8 జీ.పి.ఎ సాధించి ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపినట్లే బాసర ట్రిబుల్ ఐటీలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధిస్తుందన్నారు. విద్యార్థిని అభినందించి ఆశీర్వదించారు. ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచిగా రాణించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, తూడుకుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, ప్రకాష్‌బాబు, అజీమ్, శ్రీనివాస్‌గౌడ్, మురళీధర్, సత్యనారాయణ సాగర్, సంతోష్, కల్పన, వసంత, స్వరూప తదితరులు ఉన్నారు.

## నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్సీని కలిసిన రైతులు



**వెల్దండ, జూన్ 12 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన డీఎల్ఐ భూ నిర్వాసితులు ప్రభుత్వం ఇవ్వాల్సిన పరిహారం అందించాల్సిందిగా సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో రైతులు కలిసి విన్నవించారు. ఎమ్మెల్సీ జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు భూ నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత...**

వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన ముత్యాలి రూ.16వేలు, అనిల్‌కు రూ.31వేలు, కంటోనిపల్లికి చెందిన శ్రీరాములుకు రూ.47, టి.శ్రీనుకు రూ.16వేలు, కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి చెందిన ఆర్.కళ్యాణి రూ.16వేలు, నవీన్‌కుమార్ రూ.22వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం లబ్ధిదారులకు తన నివాసంలో అందించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరికి

# శారీరక వ్యాయామం తప్పనిసరి..



- **యోగ, ధ్యానం ద్వారా జ్ఞాపకశక్తి పెరిగి, మానసిక ప్రశాంతత లభిస్తుంది**
- **పర్యావరణాన్ని పరిరక్షించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు**
- **బాల కార్మిక వ్యవస్థను సమూలంగా రూపుమాపుదాం**
- **తెలంగాణ రన్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,జూన్12,ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ శాఖ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ఏకో పార్కు వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా శారీరక వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మతలు తొలగిపోయి , ఆరోగ్యవంతమైన జీవితం సొంతమవుతుందన్నారు. యోగ , ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని,మంచి జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి, పెద్దఎత్తున మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆహ్లాదకరమైన పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఉదయం నడకకు వచ్చే వారికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సచ సెంటర్ ఆధ్వర్యంలో ఏకో పార్కు వద్ద చిన్నారులతో మానవహారం ఏర్పాటు చేసి మంత్రి చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ రన్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, , జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్‌రెడ్డి, సచ నిర్వాహకురాలు చిన్నమ్మథామస్, చంద్రశేఖర్, క్రీడాకారులు , విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణంలోని హిందీ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జీ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచ కేంద్రం సభ్యులతో ప్రతిజ్ఞ నిర్వహించి పని వద్దు చదువు ముద్దు గోడపత్రికలను ఆయన విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల కార్మికులను పనులలో పెట్టుకోరాదని, వారు విద్య అభ్యసించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. సచ కేంద్రం ద్వారా ఎంతో మందికి ఆదరణ కల్పిస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్, సిడబ్ల్యూసీ చైర్మన్ అలివేలమ్మ, రాంబాబు, లక్ష్మి, సౌజన్య, శ్రీలక్ష్మి, సచ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి తెలంగాణ రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



తెలంగాణ రన్‌లో పాల్గొని పరుగెడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మెమొంటోలు అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# తెలంగాణ దేశంలోనే అత్యధిక క్రీడా ప్రాంగణాలు..

**మహబూబ్‌నగర్‌లో అద్భుతమైన క్రీడా వసతులు**
**తెలంగాణ రన్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్ 12 ప్రభాతవార్త :** క్రీడలకు తెలంగాణ అత్యధిక ప్రాధాన్యమిస్తుందని దేశంలోనే అత్యధిక క్రీడా ప్రాంగణాలు ఉన్న రాష్ట్ర మనది అని రాష్ట్రక్రీడాశాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 16700 క్రీడా ప్రాంగణాలతో తెలంగాణ చరిత్ర సృష్టించిందని ఆయన తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్టేడియం గ్రౌండ్స్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రన్‌ను మంత్రి బెలూన్లు, పావురాలను ఎగురవేసి, జెండా ఊపి ప్రారంభించారు. రన్ స్టేడియం గ్రౌండ్ నుంచి కొత్త బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తావరకు కొనసాగింది. విద్యార్థులు యువత పుర ప్రజలు పెద్ద ఎత్తున ఈ రన్‌లో పాల్గొన్నారు. అంతకు ముందు స్టేడియం గ్రౌండ్స్‌లో మంత్రి మాట్లాడారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఒకప్పుడు క్రీడా వసతులు ఏమాత్రం ఉండేవి కాదని ఇప్పుడు స్టేడియం ఆవరణలో అద్భుతమైన ఇండోర్ స్టేడియం, ఏపిఎస్ కళాశాలలో మరో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రధాన స్టేడియంలో హాస్టల్ వసతి కల్పించి క్రీడాకారులకు అండగా నిలుస్తామన్నారు. ఆట పాటలతో పాటు విద్యార్థులు చదువులోనూ చక్కగా రాణించాలని సూచించారు. చదువుకుంటూనే భవిష్యత్తు ఉంటుందన్నారు. బాగా కష్టపడి చదువుకుని ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు అయి సొంత ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇంటర్ నుంచి ఓ ఐదేళ్లపాటు కష్టపడితే చాలు జీవితంలో స్థిరపడతారని అన్నారు. ఇప్పుడు కష్టపడి చదవకపోతే భవిష్యత్తులో ఏదో చిన్నా చితక పని చేసి బతకాల్సి వస్తుందన్నారు. సెల్‌ఫోన్‌ను టైంపాస్ కోసం కాకుండా జ్ఞానాన్ని పెంచుకునేందుకు, అనుమానాల నివృత్తి కోసం మాత్రమే వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని ఇందుకు హన్వాడ స్కూల్ ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఒకప్పుడు పాడుబడిపోయిన హన్వాడ స్కూల్ చూసేందుకు ఢిల్లీ నుండి ఓ బృందం వస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ రవినాయక్, డిఐజి ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ.కె. నరసింహ, అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీలు మహేష్, మధు, సిఐలు రాజేశ్వర్‌గౌడ్, స్వామి,ప్రవీణ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, బిగ్‌బాస్ ఫేం విశ్వ, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ రన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్,ఎస్పీ

## కేజీబీవీల్లో విద్యా సంవత్సరంలో ఆహార పదార్థాల
## సరఫరాకు టెండర్లు ఖరారు:అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాలలు, 1 యూఆర్ఎస్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న సుమారు 9వేల మంది విద్యార్థినులకు 2023-24 విద్యా సంవత్సరానికి మెనుకు అవసరమైన ఆహార పదార్థాల సరఫరాకు టెండర్లు ఖరారు చేశామని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో డీపీఓ గోవిందరాజులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేకాధికారులు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యాశాఖ అధికారులు, టెండర్లు దాఖలు చేసిన కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. మెను అమలులో గానీ, ఆహార పదార్థాల సరఫరాలో గానీ తేడాలొస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 20 మండలాలకు సంబంధించిన 20 కస్తూర్బా పాఠశాలలు, 10 కస్తూర్బా పాఠశాలలు, 10 కస్తూర్బా కళాశాలలతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు మెను అమలుకు సంబంధించి మే నెల 10వ తేదీ నుంచి ఈ నెల 8వ తేదీ వరకు టెండర్లను ఆహ్వానించగా 450దాఖలయ్యాయన్నారు. ఆహార పదార్థాలను నాణ్యమైనవి సరఫరా చేయాలన్నారు. దీనిపై సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ దృష్టి పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి యం.గోవిందరాజులు, గణాంకాధికారి ఈశ్వరప్ప, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి సూర్యచైతన్య, డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ నాగేందర్, కార్యాలయ అధికారులు శైలజ, శ్రీనివాసాచారి, పవన్‌కుమార్, సిబ్బంది శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## సంపూర్ణ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే మెరుగైన సమాజం

**- జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్**

**వనపర్తి టౌన్,జూన్12,ప్రభాతవార్త:** సమాజంలో సంపూర్ణ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ బాలకార్మిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కైలాస్ సత్యర్థి ఫౌండేషన్ , ఆర్డీఎస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని హిందీ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల్యం వెట్టిచాకిరిలో మగ్గకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వాలు వారి ప్రయోజనం కోసం ఎన్నో చట్టాలను తీసుకొచ్చాయని ఈ చట్టాలపైన అవగాహన కలినపంచి బాల కార్మికులను బడిలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ సందర్భంగా బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపుతామని బాలలను ఉన్నత స్థితికి తీసుకువెళ్తామని ప్రతిజ్ఞ చే యించారు. ఇందుకోసం ఉద్దేశించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అలివేలమ్మ, లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్, రాంబాబు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, ఆర్డీఎస్ సంస్థ అధ్యక్షులు చిన్నమ్మ థామస్, సచ కేంద్రం నిర్వా హకురాలు కవిత, న్యాయవాదులు కృష్ణయ్య, ఉత్తరయ్య, నరేందర్, బాబు, కైలాస్ సత్యర్థి ఫౌండేషన్, ఆర్డీఎస్ సంస్థ సచకేంద్రం లోక్ అదాలత్ సిబ్బంది, బాల సదన్ విద్యార్థులు సౌజన్య, నాగలక్ష్మి, కల్పన, చంద్రశేఖర్, రాజు, లక్ష్మి, అరుణ, భాస్కర్, రమేష్, రామకృష్ణ, సరిత, మజుల, రాధ, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్

## ఒరిస్సా క్షతగాత్రులకు
## బియ్యం, మందులు అందజేత

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 12 ప్రభాతవార్త :** ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన సంఘటనలో క్షతగాత్రులను నారాయణపేటలోని సంతోషమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు 5న కేజీల బియ్యం, మందులు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ డా.జెడి కరుణాకర్, మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్, కార్యకర్త శ్రీధర్ పాల్గొన్నారు.



ఒరిస్సా బాధితులకు అందజేసేందుకు మందులు కలెక్టర్‌కు అందజేస్తున్న దృశ్యం

## 8వ సారి రక్తదానం చేసిన భారత్‌రాజ్



**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జూన్ 12 ప్రభాతవార్త :** జడ్చర్లకు చెందిన నర్సింహులు అనే వ్యక్తి అనారోగ్యంతో మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా వైద్య పరీక్షలు నిర్వహించిన అక్కడి వైద్యులు అతనికి లివర్ ఆపరేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి ఎబి+పాజిటివ్ రక్తం అవసరం పడుతుందని నిర్ధారించగా ఈ విషయం తెలుసుకున్న సహాయ ఫౌండేషన్ కోయిల్‌కొండ మండల సెక్రెటరీ భారత్‌రాజ్ వెంట నే స్పందించి మహబూబ్‌నగర్, కోయిల్‌కొండ గ్రామం నుంచి స్వచ్ఛం దంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి పేషెంట్ ప్రాణాలు కాపాడారు. దీంతో ఇప్పటికి ఎనిమిది (8) సార్లు రక్తదానం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, రమేష్, శివ పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా ఒలంపిక్ డే రన్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాత వార్త:**తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఒలంపిక్ డే రన్ కమిటీని నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఒలంపిక్ డే రన్ కమిటీ చైర్మన్‌గా స్థానిక సం స్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కన్వీనర్‌గా జే.బాబులాల్స్ నియమితులయ్యారు. సభ్యులుగా శారదబాయి, కె.నవీన్, ఏ.యాదయ్య, జి.రమేష్, బాలస్వామిలను నియమిస్తూ సోమవారం కె.జగదీశ్వర్ యాదవ్ ఉత్తర్వులను జారీ చేశారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి



**అడ్డాకుల,జూన్12,ప్రభాతవార్త:**అడ్డాకుల మండలం కన్మనూరు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రాజవర్ధన్‌రెడ్డి ప్రమాదవశాత్తు కిందపడి చేతికి ఫ్రాక్చర్ అయిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి వెంటనే ఉప సర్పంచ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సుమతమ్మ, భీమ్‌రెడ్డి, అడ్డాకుల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోద జయన్న గౌడ్, రాఘవేందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుంచి 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలు...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త:**10వ తరగతి అడ్వాన్స్‌డే సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈఓ గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వతేదీ నుంచి 20వరకు నిర్వహించే పదోతరగతి సప్లమెంటరీ పరీక్షలు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఎన్ఆర్ మెమోరియల్, శ్రీ చైతన్య పాఠశాలల్లో 2 పరీక్షా కేంద్రాల్లో జరుగు తాయని డీఈఓ వెల్లడించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 823 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లానుంచి సప్లమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులందరు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్ష విధులు నిర్వహించే సిబ్బంది సెల్‌ఫోన్లు తీసుకొని రావద్దని, సెల్‌ఫోన్లతో ఎవరైన హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పరీక్షలు ప్రశాంతంగా నడిపించేందుకు రెండు పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈఓ తెలిపారు.

## పదో బెటాలియం సందర్శించిన డిజిపి అంజనీకుమార్



**గద్వాల ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** సీఎం కెసిఆర్ గద్వాల పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనికుమార్ ఐపిఎస్ పదో బెటాలియన్ సందర్శించారు. బెటాలియన్ సిబ్బందిచే గౌరవ వందనాలు స్వీకరించారు. అదేవిధంగా ఎన్నికల బందోబస్తులో, వివిపి సెక్యూరిటీ బందోబస్తులో గాని, లోకల్ పోలీస్‌కు సహాయంగా అన్ని రకాల విధులను సక్రమంగా నిర్వహిస్తున్నందుకు పదో బెటాలియన్ సిబ్బందిని, కమాండెంట్ శ్రీరామ్ ప్రకాష్‌ని డిజిపి అంజనీకుమార్ ఐపిఎస్ ప్రశ్నించారు. కార్యక్రమంలో భాగంగా డిఐజి ఎల్ఎస్ చౌహాన్, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్‌కుమార్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో అడ్డాకల్ మండల విద్యార్థినిలు



**అడ్డాకుల, జూన్12, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ ఉతనసవాలలో భాగంగా విజయ్ , మాధవి సేవా సాంస్కృతిక అకాడమీలో అడ్డాకల్ మండల సుధారాణి ఆధ్వర్యంలో హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో అడ్డాకుల మండలానికి చెందిన విద్యార్థినిలు సాంస్కృతిక కూచిపూడి నాట్యానికి మొదటి ప్రాధాన్యత సాధించారు. కీర్తన, హేమ, బింధు, వైష్ణవి , నిక్షత, నిత్యసాయి, సహస్ర, అస్మిత,హారిక విద్యార్థినీలు మొదటి బహుమతి సాధించారు. ఎన్‌సీసీ అధికారి సంధ్య చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

## రేపటి నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

**- మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 12, ప్రభాతవార్త :** పదో తరగతి పరీక్షా సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 14 నుంచి నిర్వహించనున్నట్లు డీఈవో రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం సీసీ టీవీ నిఘా పర్యవేణలో పటిష్టమైన పోలీస్ భద్రత నడుమ ఉంటుందన్నారు.పరీక్షా కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. పరీక్ష ఉదయం 9.30గంటలకు ప్రారంభమవుతుందని, విద్యార్థులు గమనించాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్ నిషేధం చదమైందని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వేసవి నృత్య శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్, జూన్12, ప్రభాతవార్త:** స్వర్ణముచ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా జరిగిన వేసవి నృత్య శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 45 మంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందారు. ఈ సందర్భంగా వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ... గత 35 సం.లుగా వనపర్తి పట్టణంలో స్వర్ణముచ అకాడమీ నిర్వాహకురాలు నీరజాదేవి ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని ఇందులో రాష్ట్రస్థాయిలో దేశ స్థాయంలో విదేశాల్లో కూడా ప్రదర్శించిన ఘనత వనపర్తి స్వర్ణముచ అకాడ మీకి దక్కుతుందన్నారు. నీరజాదేవికి రాష్ట్ర స్థాయిలో అవార్డు ఇవ్వాలని మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీరజాదేవి ప్రసాద్‌తో పాటు బీచుపల్లి యాదవ్, రఘు, సూరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**చిన్నచింతకుంట, జూన్ 12 ప్రభాతవార్త :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో మండల కేంద్రానికి చెందిన వి. మహేష్ చికిత్స నిమిత్తం లక్ష 50 వేల ఎల్ఓసి కాపీని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోటరాము,పల్లమర్రి సర్పంచ్ రవిందర్‌రెడ్డి, దేవస్థానం కమిటి సభ్యులు శేఖర్‌రెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన సదస్సు..

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త:**బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించే బాధ్యత మనందరిపైన ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రా జేష్ బాబు అన్నారు. సోమవారం తెల్కపల్లి మండలం గడ్డంపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలికార్మిక వ్యవస్థ నిర్మూలణ న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సం॥ల లోపు పిల్లలతో పనిచేయించడం, చట్టరీత్యా నేరం. దీనికి కారకులుగా తల్లిదండ్రులపై చర్య తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అంతే కాకుండా విద్యార్థులపై ఒత్తిడి లేకుండా మార్కుల గురించి ఎక్కువగా భయపెట్టవద్దని, చిన్న పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారిని ప్రతి రోజు పాఠశాలకు పంపాలని సూచనలు చేశారు. జిల్లా ప్రిన్సిపాల్ సీనియర్ జడ్జ్ జి.సబిత మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాలు, తల్లిదండ్రుల పాత్రపై అవగాహన కలిగించారు. ఎంపీపీ కొమ్ము మధు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కేశరెడ్డి దేవిక తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్



**ఊట్కూర్, జూన్ 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిప్రాస్‌పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ సుమగళ నారాయణ, టిఆర్ఎస్ నాయకులు సురేష్‌తో కలిసి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్లాలని గ్రామాలే పట్టణాలకు పట్టుకొమ్మలని ప్రతి గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తుందన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్తానని తెలిపారు.

# నాగర్‌కర్నూల్‌లో ఘనంగా తెలంగాణ రన్...

**-ప్రపంచ దిగ్గజ పరిశ్రమల పెట్టుబడులతో యువతకు భారీగా ఉపాధి**

**- అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్**



తెలంగాణ 2కే రన్ కార్యక్రమం



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త:**ప్రపంచ దిగ్గజ సంస్థల పెట్టుబడులతో తెలంగాణ పారిశ్రామిక కేంద్రంగానే గాక బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమని నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ పేర్కొన్నారు. తెలంగాణ అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ పట్టణంలో తెలంగాణ రన్‌ను నాగర్‌కర్నూల్ పరేడ్ గ్రౌండ్ నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు తెలంగాణ 2కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. ట్యాంక్ బండ్‌లోని పెద్ద జాతీయ జెండా వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్‌ను అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్, అదనపు ఎస్పీ రామేశ్వర్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.మోతిలాల్ మాట్లాడుతూ పలు ప్రపంచ దిగ్గజ సంస్థల పరిశ్రమల పెట్టుబడులతో తెలంగాణ ప్రపంచ పారిశ్రామిక కేంద్రంగా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతూనే తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. దశాబ్ది పాలనలో తెలంగాణ ఎన్నో రంగాలు అభివృద్ధి చెందాయని, తెలంగాణ యువత స్వయం శక్తితో ఆర్థికంగా ఎదుగుతూ తమ కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం తోడ్పాటునందిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నర్సింగ్‌రావు, జిల్లా యువజన సర్వీసుల క్రీడల శాఖ అధికారి నటరాజ్, జిల్లా పశ్చిమవర్ధక శాఖ అధికారి రమేష్, సీపీఓ భూపాల్‌రెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, వ్యాయమ ఉపాధ్యాయులు, సీఐలు, ఎస్ఐలు, యువకులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కలెక్టరేట్‌లో తొలి ప్రజావాణిలో 122 ఫిర్యాదులు...**

నూతన కలెక్టరేట్‌లో తొలిసారిగా ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై 122 ధరఖాస్తులను స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్ తెలిపారు. ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును అధికారులు జవాబుదారి తనంగా స్వీకరించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రతి శాఖ అంకిత భావంతో పనిచేయాలన్నారు. ప్రతి ఉద్యోగి ప్రజలకు అంకితభావంతో నిస్వార్థంగా సేవలందించినప్పుడే వారు ప్రజాభిమానాన్ని చురగొంటారని ఉద్యోగులకు సూచించారు. జిల్లాలో దశాబ్ది దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నటరాజ్, ఫిర్యాదు దారులు తదితరులు ఉన్నారు.

## బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం:డిస్ట్రిక్ట్ సివిల్ కోర్టు న్యాయమూర్తి



మాట్లాడుతున్న డిస్ట్రిక్ట్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జి. శ్రీనివాస్



పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జి. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ బాలకార్మికులను అంతం చేయడానికి సార్వత్రిక సామాజిక రక్షణ అనే నేపథ్యంతో బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పటిష్టమైన సామాజిక రక్షణ స్థాపించడానికి, బాల కార్మికుల నుండి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు, పథకాల గురించి తెలిపారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 152 మిలియన్ల మంది బాల కార్మికులు ఉన్నారన్నారు. వీరిలో 72 మిలియన్లు ప్రమాదకర పనిలో ఉన్నారని, బాల కార్మికుల అంతర్జాతీయ సమస్యపై అవగాహన తీసుకురావడానికి దాన్ని తొలగిం చడానికి కృషి చేస్తున్నామన్నారు. జూన్ 12ను ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంగా నిర్ణయించినట్లు తెలిపారు. బాల కార్మికులుగా నెట్టబడిన పిల్లలు ప్రపంచమంతటా అనుభవించే ప్రతికూల మానసిక, శారీరక ఆందోళనల గురించి జ్ఞానాన్ని పెంచడానికి ఈ రోజు జరుపుకుంటున్నామన్నారు. బాల కార్మికులకు దోహదపడే కారణాలను పరిష్కరించడానికి వ్యక్తులు సమర్థవంతమైన సాధనాలను రూపొందించడానికి కూడా ఈరోజు ఒక అవకాశంగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌కుమార్, బార్ వైస్ ప్రెసిడెంట్ నందు నామాజీ, అడ్వకేట్ వినోద్, పారా లీగల్ వాలంటీర్ లాడ్జి ఆశప్ప, విలేజ్ సెక్రెటరీ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు, బాలలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో మాజీ ఎమ్మెల్యే సంపత్ హౌస్ అరెస్టు ..



పోలీసులు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను ముందస్తుగా హౌస్ అరెస్టు చేసిన దృశ్యం

**ఇటిక్యాల, జూన్ 12 ప్రభాతవార్త :** జోగులాంబ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన కలెక్టర్, ఎస్పీ కార్యాలయం, పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కెసిఆర్ వస్తుండగా సోమవారం తెల్లవారుజామున శాంతినగర్‌లోని ఏఐసిసి కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను పోలీసులు ముందస్తుగా హౌజ్ అరెస్టు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక సందర్భంగా ప్రజా సమస్యలను ఎవరు అడగకుండా ముందస్తుగా ప్రతిపక్ష పార్టీల నాయకులను గృహనిర్బదం చేయడం ముందస్తుగా అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాలోని ప్రతిపక్ష పార్టీల నాయకులను నిర్బందించడం, అరెస్టు చేయడం హేయమైన చర్యని ముఖ్యమంత్రి సమస్యలు తెలుసుకునే ఆలోచన చేయాలని పరదాల చాటున ముఖ్య మంత్రి పర్యటన ఉందని విమర్శించారు. జిల్లాలోని గద్వాల, అలం పూర్ నియోజవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని కాంగ్రెస్ పార్టీ సమయం కోరితే సమయం ఇవ్వలేదని అరెస్టు చేసిన వారిని వెంటనే విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీలను ముందస్తు అరెస్టు చేయడంలో అధికార పార్టీ నా యకుల ఆలోచనతోనే అరెస్టులు చేశారని విమర్శించారు. అరెస్టులు చేసిన గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో ఉన్న సమస్యలపై పోరాడేందుకు కాంగ్రెస్‌పార్టీ నిరంతరం పోరాడుతుందని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హెచ్చరించారు.

## ఈనెల 18న మోర్చాల సంయుక్త సమ్మేళనం..



మాట్లాడుతున్న బి.కృష్ణ

**వనపర్తి టౌన్, జూన్12, ప్రభాతవార్త:** ఈనెల 14న బీజేపీ సీనియర్ నాయకుల సమావేశం, 18వ తేదీన వివిధ మోర్చాల సంయుక్త సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని , జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ... బీజేపీ జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి అసెంబ్లీ పరిధిలో రెండు సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈనెల 21 నుండి ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయాలని, నరేంద్రమోడీ గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు 14వ ఆర్థిక సంఘం ద్వారా ఇచ్చే నిధుల గురించి ప్రజలకు తెలియజేయాలని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే రామ మందిర నిర్మాణం 370 ఆర్టికల్ , త్రిబుల్ తలాక్ లాంటి నిర్ణయాలు తీసుకున్న గొప్ప నాయకుడు నరేంద్రమోడీ అని ఆయన అన్నారు. కరోనా కష్టకాలంలో పేదలందరికీ ఉచితంగా రేషన్ బియ్యం ఇచ్చి వ్యాక్సినేషన్ ఇచ్చిన ఘనత నరేంద్రమోడీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, యువమోర్చా జిల్లా అధ్యక్షులు అనుజ్ఞరెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎ.కుమార్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కరీం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కల్పన, వనపర్తి అసెంబ్లీ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, మోర్చాల ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ గౌడ్, బాలు నాయక్, కవిత, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్, సోషల్ మీడియా ఇంచార్జీ రాజు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో సంతోషంగా జీవించాలి..

**ముచ్చింతల, నెల్లికొండిలలో దేవత విగ్రహాల ప్రతిష్ట పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**





విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట, జూన్ 12 ప్రభాతవార్త :** ప్రజలందరు సంతోషంగా జీవించేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు.సోమవారం మండలంలోని ముచ్చింతల, నెల్లికొండి గ్రామాలలో బొడ్రాయి, గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ముచ్చింతలలోని ప్రతిష్ట మహోత్సవాలలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ హోమాలు యజ్ఞ యాగాదులతో పాటు గ్రామ దేవతలు, విగ్రహాలు, బొడ్రాయి ప్రతిష్ట భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతిష్టించిన గ్రామ దేవతలు, బొడ్రాయిలను ఎమ్మెల్యే దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నెల్లికొండి గ్రామంలో పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టతో పాటు నవగ్రాహలు, నాగదేవత, లింగేశ్వర, నందీశ్వర విగ్రహాల ప్రతిష్టలను వేద పండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. ప్రతిష్టించిన పోచమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇరు గ్రామాల ప్రజలు ఆధ్యాత్మిక సంబరాలలో మునిగితేలారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా గ్రామాల్లో పండగ వాతావరణం సంతరించుకుంది. కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు హరిత, వెంకటేష్, ఎంపిటిసి శ్రీదేవి, సాయిలుయాదవ్, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రతిష్ట మహోత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి



గుంటి రవి ఫైల్

**చిన్నంబావి, జూన్12, ప్రభాతవార్త:** చిన్నంబావి మండల కేంద్రంలో భీమ్లా నాయక్ తండా సమీపంలో పాడుపడ్డ వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చిన్నంబావి మండలంలోని బెక్కెం గ్రామం పెద్దబిల్కుకు చెందిన గుంటి రవి (45) తండ్రి కొండన్న అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని ఏఎస్ఐ జయన్న తెలిపారు.

## గంగమ్మ తల్లి విగ్రహాల ఊరేగింపు



**ఖిల్లాఘణపురం, జూన్12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక గంగపుత్ర కాలనీలో ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతన గంగమ్మ దేవాలయంను గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్మించారు. నేటి నుండి మూడు రోజుల పాటు గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సోమవారం గంగమ్మ తల్లి విగ్రహాలు గ్రామస్తుల, భక్తుల ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ.. సోమవారం నుండి మూడు రోజుల పాటు గ్రామ ప్రజలు నిష్టగా ఉండి గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ గంగపుత్ర సంఘం సభ్యులు నారాయణ, బాలస్వామి, గోపాల్, సింగోటం శ్రీనివాసులు, సత్యం రాజు, వెంకటేష్ , నరేందర్ , దేవేందర్, యాదయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల మీడియా మిత్రులను సన్మానించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



**అడ్డాకుల , జూన్12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అడ్డాకుల మండలం కాటవరం స్టేజీ నుండి భూత్పరు సర్కిల్ సీఐ రజిత అధ్యక్షత నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అడ్డాకుల పోలీస్ స్టేషన్‌లో మండల మీడియా మిత్రులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ పత్రిక శ్రీనివాసులు, సూర్య పత్రిక రవి గౌడ్, వెలుగు ప త్రిక ప్రసాద్, విఫై మంగరాయి వెంకటేష్, నమస్తే తెలంగాణ పత్రిక రమేష్, ఈనాడు పత్రిక బాలస్వామి, తెలుగు సత్తా సుందర్ , అడ్డాకుల ఎస్ఐ మాధవరెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వర్ధంతి



**గద్వాల ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గట్టు భీముడు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కన్స్యూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, తెరాస పార్టీ సీనియర్ ఉద్యమ నాయకుడు మహబూబ్ అలీ, గట్టు సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు పాల్గొని నివాళులర్పించారు. భీమన్నలేని లోటు మా ఈ నడిగడ్డకు మాకు తీర్చలేని దు:ఖాన్ని మిగిల్చిందంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మద్దిలేటి, వెంకటేష్‌నాయుడు, నాగర్‌దొడ్డి కిరణ్, గాజుల హరిసురేష్, చిట్టిబాబు, శ్రీనివాసులు,శేఖర్, రంగన్న, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు



**ఇటిక్యాల, జూన్ 12 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ గద్వాల జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్, ఎస్పీ కార్యాలయం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకుని ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందస్తుగా అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి సర్పంచ్ రవి, రాజ్‌కుమార్, షేక్ జమాల్, నందు, వెంకటేష్, రఘునాయుడు, పాష, రాము, గోపాల్, బిజెపి నాయకులు తిమ్మారెడ్డి, దశరథం సాగర, బీఎస్పీ నాయకులు రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్ తదితరులు ఉన్నారు.

## గట్టు ఎత్తిపోతల పూర్తయితే
# గద్వాల వజ్రతునక అవుతుంది..

**మొదటి పేజీ తరువాయి భాగం..**


కలెక్టర్‌ను కుర్చీలో కూర్చోబెట్టిన సీఎం

ప్రతినిధులు, అధికారులకు ఇది దక్కుతుందని మరో 5,10 సంవత్సరాలు కష్టపడి పని చేస్తే మనల్ని ఎవరు దాటి ముందుకు వెళ్లలేరని ఆయన తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం ధాన్యం పండించటంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉండేదని, అలాంటిది ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మొదటిస్థానంలో ఉందని, దేశ వ్యాప్తంగా 94 లక్షల ఎకరాలలో ధాన్యం పండిస్తే తెలంగాణలోనే 56.40 లక్షల ఎకరాలలో వరిధాన్యాన్ని పండించామని తెలిపారు. గద్వాలకు మెడికల్ కాలేజీ రాబోతున్నదని, గద్వాల , నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాలలు వస్తాయని ఎవరూ ఊహించలేదని, ఇది ఈ ప్రాంత ప్రజలకు వరం లాంటిదని, ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాకు 5మెడికల్‌కళాశాలలు రావడం సంతోషమని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమలు వంటి అనేక రంగాలలో తెలంగాణ ఎన్నో అవార్డులను సాధించిందని, ముఖ్యంగా ఐటి రంగంలో 56వేల కోట్ల ఐటిఎగుమతులు ఉంటే, ప్రస్తుతం 2.47 లక్షల కోట్ల ఎగుమతులకు రాష్ట్రం ఎదిగిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో సమాహారంగా, సమ్మిళిత అభివృద్ధి సాధిస్తున్నామని, ఈఅభివృద్ధి ఇలాగే కొనసాగించాలని, ఇందుకు ప్రతిఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 1600ల కోట్లతో ఐడిఓసిలు నిర్మిస్తున్నామని, ఇప్పటివరకు 20ప్రారంభించుకున్నామని, జోగులాంబ గద్వాల జిల్లాతో ఇది 21కి చేరిందన్నారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్, రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, గద్వాల జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డా. అబ్రహాం, జడ్చర్ల ఎమ్మెల్యే, మాజీమంత్రి డా. సి. లక్ష్మారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# నడకతో సంపూర్ణ ఆరోగ్యం..

**మొదటి పేజీ తరువాయి భాగం..**


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలుస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడ్డాక ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజలు గతానికి ఇప్పటికీ తేడాను గుర్తించాలన్నారు. అనంతరం రన్ లో విజేతలుగా నిలిచిన మనీషా, లక్ష్మి, రమ్య, రామకృష్ణ, మధు, కార్తీక్‌లకు ఎమ్మెల్యే బహుమతులు అందజేసి అభినందించారు. రన్‌లో నియోజకవర్గంలోని అన్నిమండలాల నుంచి పెద్దఎత్తున పాఠశాలల విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అన్ని సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చైర్‌పర్సన్ సారికారామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, ఎంఈవో మంజులాదేవి, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, ఉమాశంకర్‌గౌడ్, శశికిరణ్, దేవా, సతీష్, చైతన్యచౌహాన్, లత, శ్రీశైలమ్మ, ఉమాదేవి, సీఐ జములప్ప, నాయకులు పిట్టల మురళి, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, హఫీజ్, ప్రీతం, టైగర్ నర్సింహులు, శంకర్‌నాయక్, సాయి, ఇమ్రాన్, జీనురాల సత్యం, సూరి, చెన్నకేశవులు యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అరెస్టు చేసిన అఖిలపక్ష నాయకులను వెంటనే విడుదల చేయాలి

## అరెస్టులతో అణిచివేయడం అప్రజాస్వామికం
## సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

**ఉండవెల్లి, జూన్ 12 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన సందర్భంగా సోమవారం గద్వాలలో అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయటాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపాలనుకోవడం మూర్ఖత్వమని అన్నారు. అఖిలపక్షం ప్రతిపాదించిన మెడికల్ కాలేజీతో సహా ఇతర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అర్ధరాత్రిపూట పోలీసులతో ఇండ్లకు వెళ్లి అరెస్టులు చేయడం అంటే బ్రిటిష్ నాటి పరిపాలనలో ఉన్నామా? ప్రజాస్వామ్యం పేరుకు మాత్రమేనా? పాలకులకు మాత్రమే ప్రజాస్వామ్యం ఉందా? పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న రాష్ట్రంలో ప్రజల తరపున మాట్లాడే పార్టీలకు, సంఘాలకు హక్కులేకుండా చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వెలిబుచ్చారు.

# తెలంగాణ 2కె రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల





**అడ్డాకుల, జూన్12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అడ్డాకుల మండలం కాటవరం గ్రామ స్టేజీ నుండి అడ్డాకుల పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించిన 2కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు డీఎస్పీ రమణారెడ్డి , మండల జడ్పీటీసీల నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి, భూతప్పూర్ సీఐ రజిత పాల్గొన్నారు. పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో యువకులు ప్రజాప్రతినిధులు కళాశాల విద్యార్థులు క్రీడాకారులు ఉత్సాహంగా తెలంగాణ రన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పోలీస్ శాఖ వారి నేతృత్వంలో డీఎస్పీ రమణారెడ్డి ఆధ్వర్యంలో భూతప్పూర్ సీఐ రజిత అధ్యక్షతన ఐదు మండలాల సబ్ ఇన్స్పెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పటిష్టమైన భద్రత పోలీస్ వ్యవస్థ కొనసాగుతుందని హైదరాబాద్‌లో నెలకొల్పిన అత్యాధునిక సదుపాయాలతో పోలీస్ హెడ్ కంట్రోల్ రూమ్ దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి, సీఐ రజిత, ఐదు మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు అడ్డాకల్ ఎస్ఐ మాధవరెడ్డి, మూసాపేట ఎస్ఐ విజయ భాస్కర్, దేవరకద్ర ఎస్ఐ వెంకటేష్, సీసీ కుంట ఎస్ఐ మోహన్ బాబు, భూతప్పూర్ ఎస్ఐ భాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగార్జున రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ మహమ్మద్, తహసీల్దార్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు చంద్రమోహన్ రెడ్డి నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ 2కె రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# నూతన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం కెసిఆర్..

## హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు


సీఎం కెసిఆర్‌కు మెమెంటోను అందజేస్తున్న ఎస్పీ


హోంశాఖ మంత్రికి మెమెంటో అందజేస్తున్న ఎస్పీ


మంత్రి నిరంజన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ


ఎస్పీ కుటుంబ సభ్యులతో సీఎం కెసిఆర్

**గద్వాల ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని బిజెపి క్యాంపులో రూ. 38.5 కోట్లతో 22 ఎకరాలలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఘనంగా ప్రారంభించారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, రిబ్బన్ కట్‌చేసి అత్యాధునికంగా నూతన సాంకేతికతతో నిర్మించిన నూతన జిల్లా పోలీస్ కార్యాలయంను వేద మంత్రాల మధ్య ప్రారంభోత్సవం చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఎస్పీ ఛాంబర్‌ను సందర్శించి ఎస్పీ కె. సృజనను ఛైర్‌లో కూర్చోబెట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రిని, హోం మంత్రి మహమూద్‌అలీ, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర సిఎస్ శాంతకుమారి, ఐఎఎస్‌ని, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ ఐపిఎస్‌ని, పోలీస్ హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కొల్లేటి దామోదర్‌ను బొకేతో స్వాగతం పలికి శాలువా, మెమెంటోతో సన్మానించారు. అనంతరం ఎస్పీ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి మొక్కను అందజేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్, మొదటి ఫ్లోర్, రెండవ ఫ్లోర్‌లను కలిగి ఉన్నది. బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఆఫీసులలో ఎస్పీ చాంబర్, సిసి రూమ్, రిసెప్షన్, అడిషనల్ ఎస్పీ రూం, ఓఎస్‌డి రూమ్, పబ్లిక్ గ్రీవెన్స్ ఆల్ పాస్‌పోర్టు వెరిఫికేషన్ సెల్, కమ్యూనికేషన్ రూమ్, బిల్డింగ్ ఇంఛార్జి రూమ్, పిఆర్‌ఓ రూమ్, ఆఫీస్ స్టోర్ రూమ్, మొదటి ఫ్లోర్‌లో ఉన్న ఆఫీసులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎస్బీ ఆఫీస్ డిసిఆర్బీ, ఏ, బి సూపరింటెండెంట్ సెక్షన్స్, విడియో కాన్ఫరెన్స్ హాల్, ఉమెన్ రెస్ట్‌రూమ్ పిడి సెల్ ఉండగా, రెండవ పోర్షన్‌లో ఉన్న ఆఫీసులలో, ఐటిసెల్ సైబర్ ల్యాబ్, కమాండ్ కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ కంట్రోల్ రూమ్, కాన్ఫరెన్స్ హాల్, డిజిటల్ ట్రైనింగ్ సెటర్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, ట్రైనింగ్ సెంటర్లు ఉన్నాయి. జిల్లా పోలీస్ కార్యాలయం రానున్న శతాబ్ద కాలానికి ఉపయోగపడేలా కొత్తగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, ఐటి ఆధారిత సేవలను ఉపయోగించడం ద్వారా నేర పరిశోధనతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ, మెరుగైన పోలీసింగ్‌ను చేపట్టే విధంగా భవనాలు నిర్మించడం జరిగింది. ఈ నూతన పోలీస్ కార్యాలయ భవనాల్లో పౌరులతో పీస్ కమిటి, మైత్రిసంఘాల, పోలీస్ అధికారులతో సమావేశాల నిర్వహణకు విశాలమైన కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ట్రాఫిక్ కమాండ్ కంట్రోల్ సెంటర్, సైబర్ సెల్, డిజిటల్ ట్రైనింగ్ సెంటర్, ఫంక్షనల్ వర్టికల్ మానిటరింగ్ కేంద్రం ఇలా ఎన్నో ప్రత్యేకతలతో కూడిన ప్రత్యేక విభాగాలున్నాయి. ఈ కొత్త పోలీస్ కార్యాలయాల్లో ఉన్న ప్రత్యేకతల్లో

రిసెప్షన్ సెంటర్: జిల్లా పోలీస్ కార్యాలయంలోకి ఫిర్యాదుదారులు ప్రవేశించగానే రిసెప్షన్ కేంద్రంలో పిటిషన్‌ను స్వీకరిస్తారు. పిటిషన్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్‌లో స్వీకరించిన ఈ పిటిషన్‌కు సంబంధించిన ప్రత్యేక నంబర్ పిటిషన్ దారుడికి మెసేజ్ రూపంలో మొబైల్ ఫోన్‌కు వస్తుంది. దీంతో తన ఫిర్యాదుకు సంబంధించి స్టేటస్‌ను తెలుసుకునే వీలుంటుంది.

**కమాండ్ కంట్రోల్ సెంటర్:** ముందు ముందు రానున్న ఆధునిక సాంకేతికను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మొత్తం కమిషనరేట్ పరిధిలోని సిసి టివిల పర్యవేక్షణ, ముఖ చిత్ర గుర్తింపు, (ఫిషియల్ రికగ్నేషన్)విధానం కూడాఉంది. గద్వాల పట్టణంతో పాటు జిల్లాలో ఉన్న సిసి టివిలను ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణను నిరంతరం పర్యవేక్షిస్తారు.

**మీటింగ్ హాల్ :** జిల్లా పరిధిలో శాంతి, భద్రతల పరిస్థితుల సమీక్ష, శాంతి, మైత్రి సంఘాల సమావేశం, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాల నిర్వహణపై అన్ని హంగులతో ప్రత్యేక సమావేశపు హాల్ కూడా ఏర్పాటు చేశారు. ఐటి, సైబర్‌సెల్, ఈ ఐటి, సైబర్ సెల్‌లో ఆధునిక పరిజ్ఞానంతో కూడిన ఫోరెన్సిక్ పరికరాలున్నాయి. మొబైల్ ఫోన్, హార్డ్‌డిస్క్‌ల నుండి ఏ సమాచారమైనా స్వీకరించే పరిజ్ఞానం ఈ సైబర్ సెల్‌లో ఉంది.

**క్లూస్‌టీమ్, ఎఫ్‌బి సెంటర్ :** నేర పరిశోధనలో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా కేసులను అతి తక్కువ సమయంలో ఛేదించే విధంగా ఈ ఎఫ్‌పిబి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భౌతిక సాక్షాల సేకరణ, శరీర ద్రవాల సేకరణ కిట్ వేలిముద్రల సేకరణ కిట్‌లు సెంటర్లో ఉన్నాయి.

**విధి నిర్వహణ విశ్లేషణా కేంద్రం:** జిల్లా పరిధిలోనిఅన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులకు నిర్దేశించిన వర్టికల్ విధులను అదికారులు ఏ విధంగా నిర్వహిస్తున్నారు అనే విషయాలను ఈ ఫంక్షనల్ కాంపిటెన్సీ సెంటర్‌లో విశ్లేషిస్తారు. పోలీస్ అధికారులకు నిర్దేశించిన 17 ఫంక్షనల్ వర్టికల్ అంశాలు చేసే ఈ విశ్లేషణ ద్వారా వచ్చే ఫలితాలను సంబంధిత పోలీస్ అధికారులకు ఈ కేంద్రం తెలియజేస్తుంది.

**డిజిటల్ ట్రైనింగ్ సెంటర్ :** సాంకేతిక రంగంలో వచ్చే ఆధునిక విధానాలపై పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు ప్రత్యేక శిక్షణను అందించేందుకు ఈ కేంద్రం ఏర్పాటు చేశారు ఎస్‌బి కంట్రోల్, సోషల్ మీడియా కేంద్రం జిల్లాపోలీస్‌కు కళ్లు, చెవులుగా స్పెషల్ బ్రాంచ్ విభాగం పని చేస్తుంది. జిల్లా పరిధిలో జరిగే పలు సంఘటనలను ఈ విభాగం సేకరిస్తుంది.

ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాలలో వచ్చే సమాచారాన్ని ఈ కంట్రోల్ రూమ్‌లో విశ్లేషించి అందులో కనుకున్న విషయాలను కమిషనర్‌కు ఎప్పటికప్పుడు తెలియజేస్తారు. జిల్లా పోలీస్ కార్యాలయ భవనంలో 120 మంది పౌరులు కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు కూడా ఉన్నాయి. కార్యక్రమంలో సీఎంఓ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఎఎస్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ రతన్, ఇంటలిజెన్సి అదనపు డిజిపి అనిల్‌కుమార్, మల్టీజోన్ 2 ఐజి షాహనవాజ్ ఖాసీం ఐపిఎస్, జిల్లా పరిషత్ ఛైర్మన్ కె.సరిత, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే డా.విఎం అబ్రహాం, మహబూబ్‌నగర్ ఎంపి శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, జోగులాంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్ ఐపిఎస్, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డీఎస్పీలు రంగస్వామి, సాయుధ దళ డిఎస్పీ ఇమ్మానియేల్, జిల్లా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో భూగర్భ జలాలు పెరిగాయి..

## కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారి పొసామా బసు కితాబు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లాలో నీటి నిల్వ కార్యక్రమాల వల్ల భూగర్భ జలాలు పెరిగాయని, జిల్లాలో అనేక మార్పులు వచ్చాయని కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారి, ఐఎస్ అధికారి పొసామీ బసు అన్నారు రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఆమె మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం నిజాలపూర్ గ్రామం, భూత్పూర్ మండలం తాటికొండ, కొత్త మొల్గర, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి చెక్‌డ్యాములు, ఊటకుంటలు, ఫారం పాండ్స్, నీటి నిల్వ కట్టడాలు, మనుషుల వ్యర్థాలతో శుద్ధిచేసే కేంద్రాన్ని, ఫిష్ పాండ్, ఆయిల్ పామ్ తోటల పెంపకం, తదితర కార్యక్రమాల అమలు తీరును తనిఖీ చేశారు. ముందుగా పొసామీ బసు మూసాపేట మండలం నిజలాపూర్‌లో చెక్ డ్యామును, రీచార్జ్ వెల్‌ను, అదేవిధంగా ఫిజో మీటర్‌ను పరిశీలించారు. ఇవి ఏర్పాటు కాకముందు గతంలో భూగర్భజలాలు 11 మీటర్లు ఉండగా, చెక్‌డ్యాం నిర్మాణం, రీఛార్జ్ వెల్‌లు నిర్మించిన తర్వాత 4 మీటర్లకు పెరిగినట్లు అధికారులు, నోడల్ అధికారికి వివరించారు. అనంతరం తాటికొండలో రైతు తిరుపతయ్య వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఫామ్ పాండును, ఊటకుంటను తనిఖీ చేశారు. దీని ద్వారా చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు వివరించారు. కాగా ఇదే మండలం కొత్త మొల్గరలో అమృత్‌సరోవర్ పథకంలో చెరువును చేపట్టగా చెరువులో పూడికతీత వల్ల కలిగిన ఫలితాలపై ఆమె స్పందిస్తూ నీరు ఎంతవరకు పెరిగిందని? తద్వారా అదనపు ఆయకట్టు వివరాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె కొమ్మిరెడ్డిపల్లిలో ఆయిల్‌పామ్ తోటలు, ఫిష్‌పాండ్స్ వంటివి పరిశీలించారు. మహబూబ్‌నగర్‌లో మున్సిపాలిటీ పరిధిలోని మౌలాలిగుట్ట వద్ద ఉన్న మనుషుల వ్యర్థపదార్థాల శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓడిఎఫ్‌పై ప్రజల్లో అవగాహన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నీటిని సంరక్షించడం, నీటి నిలువ కార్యక్రమాల వల్ల మహబూబ్‌నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని, ఇదే సమయంలో పంటల విధానంలో మార్పును తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ జిల్లాలో నీటి నిల్వ, సంరక్షణ కార్యక్రమాలు, వాటి అమలు, భూగర్భ జలాలు పెరిగిన తీరును వివరిస్తూ జిల్లాలో అడవుల పెంపకం సోక్‌పిట్ల నిర్మాణం, హరితహారం కింద పెద్ద పెద్ద మొక్కలు నాటడం, ఫీడర్ ఛానల్ ఏర్పాటు, చెరువులలో పూడిక తీయడం వంటి వాటివల్ల భూగర్భ జలాలు పెరిగాయని, దీనిద్వారా కొన్నిచోట్ల చెరువుల కింద అదనపు ఆయకట్టు కూడా సాగవుతున్నదని వివరించారు. సైంటిస్టు వెంకటసూరి, డిఆర్‌డిఓ యాదయ్య ఉన్నారు.

# ఇద్దరి ప్రాణాలు తీసిన అతివేగం ..!

- బ్రిడ్జీ పైనుండి బుర్రవాగులో పడిన కూరగాయల వాహనం
- కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు, ఆదోని కి చెందిన ఇద్దరు అక్కడికక్కడే మృతి
- అనంతపూర్‌కు చెందిన ముగ్గురికి స్వల్ప గాయాలు
- క్షతగాత్రులను పరామర్శించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్


బుర్రవాగులో పడిపోయిన బొలెరో వాహనం

**పెద్దమందడి, జూన్12, ప్రభాతవార్త:** అతివేగం ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. అనంతపూర్ జిల్లా కేంద్రానికి చెందిన డ్రైవర్ ప్రభాకర్ బొలెరో వాహనం (ఏపీ 39 టీఎస్ 8761) కూరగాయల లోడ్‌తో హైదరాబాద్ వెళ్లి తిరుగు ప్రయాణంలో అనంతపూర్ వెళ్తుండగా హైదరాబాద్ ఆరాంఘర్ చౌరస్తాలో కర్నూల్ వెళ్లేందుకు కర్నూల్‌కు చెందిన హనుమంతు, కుర్మి ఈదన్న , కుర్వ రాముడు లు కర్నూల్ వెళ్లేందుకు బొలెరో వాహనంలో ఎక్కారు. బొలెరో వాహనం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి శివారులోని 44వ జాతీయ రహదారి బుర్రవాగుపై అతివేగంగా దూసుకువచ్చిన బొలెరో వాహనం డివైడర్‌ను ఢీకొట్టి బుర్రవాగులో పడిపోవడంతో కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన గొల్ల హనుమంతు (45) ,ఆదోనికి చెందిన కుర్వ రాముడు (42) అక్కడికక్కడు మృతి చెందగా కర్నూల్ జిల్లా పెద్దకడుపూర్‌కు చెందిన కుర్మి ఈదన్న (38) తీవ్ర గాయాలపాలు కావడంతో కర్నూల్ ఆసుపత్రికి తరలించినట్లు పెద్దమందడి ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. బొలెరో డ్రైవర్ ప్రభాకర్ అతని స్నేహితులు ప్రతాప్, కుల్లవ్ నాయక్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు.

**క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్**

జోగులాంబ గద్వాల జిల్లాలో కలెక్టర్ , ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తుండడంతో ముఖ్యమంత్రి కార్యక్రమానికి మహబూబ్ నగర్ నుండి బయలుదేరిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మార్గమధ్యలో బుర్రవాగు దగ్గర రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకుని అక్కడికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. బాధితుల కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి అంబులెన్స్‌ను పిలిచి మెరుగైన వైద్యం కోసం తీవ్రంగా గాయపడిన కుర్మి ఈదన్నను కర్నూల్ ఆసుపత్రికి తరలించారు.




మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను తరలిస్తున్న దృశ్యం

# ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

## జాతీయ ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు బాబీ ఆజ్మీరా


సమావేశంలో మాట్లాడుతున్న బాబి అజ్మీర

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 12 ప్రభాతవార్త :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని జాతీయ ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు బాబీ ఆజ్మీరా తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గం మహజన్ సంపర్కంలో భాగంగా సోమవారం సంయుక్త మోర్చాలా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బాబీ ఆజ్మీరా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలన విజయోత్సవాలను పతకాలను ప్రతిశక్తి కేంద్రంలో పోలింగ్ బూతుల్లో కార్యకర్తలకు, అట్టడుగు బలహీన వర్గాలకు వివరించాలన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో లబ్ధిదారులను గుర్తించి మోడీ పథకాలను అవగాహన కల్పించాలని కృషితో పని చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా ఈనెల 22వ తేదీన జడ్చర్ల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ భారీ బహిరంగ సభ జరుగుతుందని అదేవిధంగా ఈనెల 25వతేదీన ఎమర్జెన్సీ సందర్భంగా ప్రజలకు మోడీ పరిపాలన పట్ల వారికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వీరబ్రహ్మాచారి, మధుసూదన్ యాదవ్, పార్లమెంట్ ఇంఛార్జి నాగరాజు, అసెంబ్లీ కన్వీనర్ పులమోని నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్‌గౌడ్, రాజేశ్వర్, అశోక్‌గుప్తా, సామన నర్సింహులు, కుమ్మరి రాజు, మధుగౌడ్, సాహితిరెడ్డి, కొంగలి శ్రీకాంత్, నిరంజన్‌గౌడ్, తిరుపతి, ఆంజనేయులు, డబ్బు నర్సింములు, శ్యాంసుందర్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ స్థాయి అన్ని మండలాల అధ్యక్షులు రమేష్, జి. రామకృష్ణ, నరేందర్, ఆంజనేయులు, పానుగంటి శ్రీశైలం, అన్ని మోర్చాల మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెసోళ్లకు..ప్రజలే బుద్ధి చెప్పాలి..!

**మొదటి పేజీ తరువాయి భాగం...**




ఎకరాలకు నీళ్లు అందించుకుంటున్నామన్నారు. రైతులకు ఉచిత కరెంట్ దేశంలో ఎక్కడా లేదన్నారు. కేసీఆర్ కంటే దొడ్డుగా, ఎత్తుగా ఉన్న వాళ్లు చాలా మంది మంత్రులుగా ఉండి కూడా ఎందుకు పనులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. గత నాయకులు ఏ ఒక్క ప్రాజెక్టు కంప్లీట్ చేయలేదన్నారు. మహబూబ్‌నగర్‌లో 14రోజులకు ఒక నాడు మంచినీళ్లు వచ్చేవన్నారు. ప్లాస్టిక్ బిందెలతో మహిళలు పడ్డ చూశామన్నారు. నేడు మిషన్ భగీరథతో ఆడబిడ్డ బిందెలతో బజారుకు పోకుండా ఎవరి ఇంట్లో వాళ్లే నీళ్లు పట్టుకునేలా నల్లాలు ఏర్పాటు చేశామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి పథకాలు చాలా అమలు చేసుకున్నామన్నారు. గతంలో బతకలేక బతుకు లేక మనం వలసపోయామని.. నేడు కర్నూల్, రాయిచూర్, జార్ఖండ్, బీహార్ లాంటి ప్రాంతాల మన దగ్గరకు వలస వస్తున్నారని చెప్పారు. మనం విడిపోతాం అంటే కరెంట్ రాదు..తెలంగాణ చీకటి అయితదన్నారు..మన దగ్గర 24 గంటల కరెంట్ ఉందని, తుంగభద్ర నది ఒడ్డు దాటితే 20కిలోమీటర్ల దూరంలోనే ఆంధ్రాలో 24 గంటలు ఉండదన్నారు.

**గద్వాల జిల్లాకు వరాలు..**

జోగుళాంబ గద్వాల జిల్లాకు సీఎం కేసీఆర్ వరాలు కురిపించారు. జిల్లాలోని 255 జీపీలు, 12 మండలాలు, 4 మున్సిపాలిటీలు ఉండగా, ప్రతి గ్రామపంచాయతీకి రూ.10 లక్షల గ్రాంట్, మండల కేంద్రానికి రూ.15లక్షల, గద్వాల మున్సిపాలిటీకి రూ.50కోట్లు, మిగతా మూడు మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గట్టు ఎత్తిపోతల, పల్లమ్మకుంట పథకాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.